# విద్యుత్ సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం : ఈటెల రాజేందర్

**విశ్వంభర, సుల్తానాబాద్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా శాఖల పిలుపు మేరకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం సుగ్లాంపల్లి 132కే వీస్ స్ సబ్‌స్టేషన్ ముందు బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు, వ్యవసాయ రంగానికి సంబంధించిన సమస్యల పై మాట్లాడారు. రైతులకు అవసరమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ప్రస్తుత విద్యుత్ సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరా విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించడంతో పాటు విద్యుత్ సరఫరాను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం భారతీయ జనతా పార్టీ ప్రజల తరఫున నిరంతరం పోరాటం చేస్తుందని నాయకులు తెలిపారు. అదే విధంగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి మాట్లాడుతూ హిందూ దేవుళ్ళ పైన సీఎం రేవంతోద్దిన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఇలాంటి మాటలు మరొక్కసారి మాట్లాడితే హిందువులందరూ ఏకమై బయట తిరగనివ్వబోమని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కట్కూరి సత్యనారాయణ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్, కాసగోని నిర్మల, జిల్లా కార్యదర్శి శివంగారి సతీష్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు రామగిరి అఖిల్, మహిళా మోర్చా జిల్లా



ప్రధాన కార్యదర్శి బండారి లత, మనకీ బాత్ జిల్లా కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శిలు కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్, సేవా సంకల్ప్ అభియాన్ జిల్లా కన్వీనర్ ఊషణ అన్వేష్ యాదవ్, మాజీ మండల అధ్యక్షులు వేల్పుల రాజన్న పటేల్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మెండే శంకరయ్య, యువ మోర్చా అధ్యక్షులు కొమ్మిడి రాజేందర్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు మల్క భాగ్యలక్ష్మి, బీజేపీ నాయకులు మాజీ సర్పంచ్ మేకల కార్తీక్ యాదవ్, సమ్మి రెడ్డి, పెర్క రమేష్, దాసరి వెంకటేష్, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా సురేష్ ముదిరాజ్

**విశ్వంభర, సికింద్రాబాద్ :** బీజేపీ ఓబీసీ మోర్చా సికింద్రాబాద్-మహంకాళి జిల్లా ప్రధాన కార్యదరి శ్గా ముషీరాబాద్ నియోజకవర్గం కవాడిగూడకు చెందిన సీనియర్ నాయకుడు ముదుగుల సురేష్ ముదిరాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ సికింద్రాబాద్-మహంకాళి జిల్లా అధ్యక్షుడు గుండగోని భరత్‌గౌడ్ ఆయనకు నియామకపత్రం అందజేశారు. 1988లో కవాడిగూడ డివిజన్ బీజేపీ కోశాధికారిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన సురేష్ ముదిరాజ్.. డివిజన్ ఉపాధ్యక్షుడు, బీజేవైఎం నియోజకవర్గ కార్యవర్గ సభ్యుడు, బీజేవైఎం డివిజన్ ఉపాధ్యక్షుడు, బీజేపీ నగర కార్యవర్గ సభ్యుడు, ప్రొటోకాల్ సెల్ జాయింట్ కన్వీనర్, గ్రేటర్ హైదరాబాద్ కార్యవర్గ సభ్యుడు తదితర బాధ్యతలు నిర్వహించారు. 2019, 2023లో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేశారు. తాజా నియామకంపై సురేష్ ముదిరాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్, జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానన్నారు.



## సఫాయి మిత్రుల భద్రతకు ప్రాధాన్యం కమిషనర్ హన్మంత రెడ్డి



**విశ్వంభర, సూర్యాపేట:** స్వచ్ఛతా హి సేవా--2026 కార్యక్రమంలో భాగంగా సఫాయి మిత్ర సురక్షా ఏవం సమ్మాన్ శిబిరాన్ని బుధవారం సూర్యాపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మి కుల భద్రత, గౌరవం, సంక్షేమానికి ప్రాధాన్యం కల్పిస్తూ వారికి రక్షణ పరికరాలను అందజ శేశారు. మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. హన్మంత రెడ్డి పారిశుద్ధ్య కార్మికులకు పీపీఈ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరాన్ని పరిశుభ్రంగా, ఆరో గ్యవంతంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో కీలకమని అన్నారు. విధి నిర్వహణలో కార్మికుల భద్రత కోసం తప్పని సరిగా రక్షణ పరికరాలను వినియోగించాలని సూచించారు. పని ప్రదేశాల్లో భద్రతా ప్రమాణ ాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం, గౌరవం, భద్రతకు మున్సిపాలిటీ తరఫున అవసరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజారోగ్యం, పారిశు ద్ధ్య పరిరక్షణ కోసం అంకితభావంతో పని చేస్తున్న సఫాయి మిత్రుల సేవలను ఈ సందర్భంగా అభినందించారు.

## పరిసరాల పరిశుభ్రతకు సామాజిక బాధ్యతతో కృషి: మనోజ్ రజాక్

**విశ్వంభర, ముషీరాబాద్ :** పరిశుభ్రమైన పరిసరాల కోసం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో కృషి చేయాలని సీజీఎస్టీ ప్రిన్సిపల్ కమిషనర్ మనోజ్‌కుమార్ రజాక్ సూచించారు. హైదరాబాద్ ముషీరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో కస్టమ్స్, జీఎస్టీ ఆడిట్ కమిషనరేట్ హైదరాబాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించేందుకు బుధవారం 'స్వచ్ఛతా హీ సేవా అభియాన్--2026' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మనోజ్‌కుమార్ రజాక్ మాట్లాడుతూ 'స్వచ్ఛ భారత్--వికసిత్ భారత్' నినాదంతో అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇళ్లు, పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన వారికి సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో సీజీఎస్టీ జాయింట్ కమిషనర్ ఎస్.



సతీష్‌కుమార్, అసిస్టెంట్ కమిషనర్ యాదగిరి, సూపరింటెండెంట్ పి. పీటర్, ముషీరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మెహిందీ భాను, ముషీరాబాద్ డిప్యూటీ ఐవోఎస్ నర్సరాజు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్లకు సన్మానం

విశ్వంభర, హనుమకొండ: హంటర్‌రోడ్ శాయంపేటలోని లయన్స్ క్లబ్‌లో బుధవారం ఇంజనీర్ల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ నరహరి సుధాకర్‌రెడ్డి (ఎంజేఎఫ్) హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఎంఐఎఫ్ చైర్మన్ లయన్ ఈఆర్ కొంగ మోహన్ ఆధ్వర్యంలో ఉత్తమ ఇంజనీర్లను ఎంపిక చేసి ప్రశంసాపత్రాలు అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కొంగ మోహన్ మాట్లాడుతూ ప్రతి ఏడాది 80 క్లబ్బుల పరిధిలో ఉత్తమంగా నిలిచిన 90 మంది ఇంజనీర్లను ఎంపిక చేసి సత్కరి స్తున్నట్లు తెలిపారు. సివిల్ ఇంజనీర్ల సేవలు ప్రస్తుతంతో పాటు భవిష్యత్తు లోనూ ఎంతో అవసరమని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సివిల్ ఇంజనీరింగ్ రంగం కూడా అభివృద్ధి



చెందుతోందని, ప్రస్తుతం నిర్మాణ రంగంలో కృత్రిమ మేధస్సు వినియోగం పెరుగుతోందని తెలిపారు. కార్యక్రమంలో లయన్ డాక్టర్ కే. సుధాకర్ రెడ్డి, దేవుడి రమణారెడ్డి, పొట్లపల్లి శ్రీనివాసరావు, చొప్పరి సోమయ్య, తదురు రేణుక, ప్రభా చంద్రమోహన్, డి. వెంకటసుబ్బయ్య, డాక్టర్ ఎస్. నాగవని, జీవీటీ సమన్వయకర్తలు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటర్ల నమోదును వేగవంతం చేయాలి

## ఎమ్మెల్సీ సురభి వాణీదేవి

**విశ్వంభర, ముషీరాబాద్ :** హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటర్లుగా నమోదు చేయించాలని ఎమ్మెల్సీ సురభి వాణీదేవి బీఆర్ఎస్ కార్యకర్తలకు సూచించారు. ముషీరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవంబర్ 3లోపు పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియను పూర్తి చేయించేందుకు కార్యకర్తలు కృషి చేయాల న్నారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముషీరాబాద్ నియోజకవర్గంలో 12 వేలకుపైగా పట్టభద్రుల ఓట్లు పోలయ్యాయని, రాబోయే ఎన్నికల్లో ఓటింగ్ శాతం మరింత పెంచేలా పనిచేయాలని సూచించారు. బీఆర్ఎస్ యువ



నాయకుడు ముఠా జైసింహా మాట్లాడుతూ డివిజన్ల వారీగా పట్టభద్రుల వివరాలను అధ్యక్షులకు అందజేశామని, ఓటర్ల నమోదు ప్రక్రియను త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్ వి. శ్రీనివాస్‌రెడ్డి, టి. సోమన్, బింగి నవీన్, శివముదిరాజ్, ముచ్చకుర్తి ప్రభాకర్ డివిజన్ మాజీ అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పేద వైద్య విద్యార్థికి అండగా లయన్స్ క్లబ్ రూ.20 వేల ఆర్థిక సహాయం



**విశ్వంభర, మిర్యాలగూడ:** నిరుపేద కుటుంబానికి చెందిన మెడికో విద్యార్థికి లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాల గూడ చైతన్య జనసేవా సంఘం, దివ్యాంగ్ క్లబ్ అండగానిలిచింది.మిర్యాలగూడకు చెందిన చందమల్ల వసంత్ తండ్రి శ్యామ్ సుందర్ తాపీ మేస్త్రీగా పనిచేస్తున్నారు. పేదరికం లోనే కేఎల్ఎన్ జూనియర్ కళాశాలలో చదువుకుని కష్టపడిప్రభుత్వ కళాశాలలో ఎంబీబీఎస్ సీటుసాధించా డు. అయితే పుస్తకాల కొనుగోలు కుఆర్థికఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలియడంతో సహాయం కోరాడు.విద్యార్థి పరిస్థితిని తెలుసుకున్న లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ చైతన్య జనసేవా సంఘం, దివ్యాంగ్ క్లబ్ అధ్యక్షులు దిద్దకుంట్ల శంకర్ రెడ్డి, వెంకటరమణ దంపతులు మానవత్వంతో స్పందించి రూ. 20 వేల ఆర్థికసహాయాన్నిఅందించారు.ఈ కార్యక్రమంలో కోల సైదులు ముదిరాజ్, సింగు రాంబాబు, ఏచూరి భాగ్యలక్ష్మి, ఏచూరి మురారి, కేఎల్ఎన్ కళాశాల కరస్పాండెంట్ బిక్కుమల్ల కిరణ్ కుమార్, ప్రిన్సిపాల్ నరేందర్ రెడ్డి, డైరెక్టర్లు పి.ఎల్.ఎన్ రెడ్డి, టి.హనుమంత రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా 9వ పోషణ మాసం



**విశ్వంభర, మద్దులపల్లి:** ఐసీడీఎస్ దామరచర్ల ప్రాజెక్టు ఆధ్వర్యంలో మాద్దులపల్లి మండలం ఆగమోత్కూర్ సెక్టార్ పరిధి లోని పాములపహాడ్ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం 9వ పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సీడీపీఓ శాంతిహాజరైవ ాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం ద్వారా అందజేస్తున్న బాలామృతం తో తయారు చేసుకునే పోషకాహార వంటకాలు, వాటి వలన గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు కలిగేపోషకప్రయోజనాలను వివరించారు. ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని సూచిం చారు.ఈకార్యక్రమంలో పాములపహాడ్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కునుకుంట్ల అంజయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సత్యనారా యణ,ఏఎన్ఎంజీనత్,ప్రభుత్వపాఠశాలప్రధానోపాధ్యాయులు వెంకన్న, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణీ లు,బాలింతలుపాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు

**విశ్వంభర , హుస్నాబాద్ :** హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ జన్మదిన వేడుకలను బుధవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా పట్ట ణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి సతీష్ కుమార్ జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ యువజన



విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని,సొంత ఖర్చులతో జూనియర్ కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేశారని, వేలకోట్లతో హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే తల్లులు, చిన్నారుల ఆరోగ్యం



**విశ్వంభర , హుస్నాబాద్ :** హుస్నా బాద్ మండలంలోని బల్లునాయక్ తండ అంగన్‌వాడీ కేంద్రంలో హుస్నాబాద్ సెక్టార్ స్థాయి పోషణ మాసం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూ పర్‌వైజర్ కవిత మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు శ్రీమంతాలు, ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాశన నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

## మత్తు సిరప్ బాటిళ్ల పట్టివేత

**విశ్వంభర, జీహెచ్ఎంసీ:** వైద్యుల చీటీ లేకుండా మత్తు కలిగించే సిరప్‌లను అధిక ధరకు విక్రయిస్తున్న మందుల దుకాణంపై ఎక్సైజ్ రాష్ట్ర ప్రత్యేక కార్యదళం అధికారులు దాడి చేసి 50 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. తార్నాక నాగార్జున కాలనీలోని ఏబీ జెనరిక్ మందుల దుకాణంలో మత్తు కలిగించే సిరప్‌లను విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో సీ.ఐ. వెంకటేశ్వర్లు, ఎస్ఐ మంజు, సిబ్బందితో కలిసి దాడి చేశారు. రూ.200 విలువైన సిరప్‌ను రూ.500 వరకు అధిక ధరకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈ వ్యవహారంలో కాజా బషీర్ ఉద్దీన్ ఖాన్‌పై వైద్యుల చీటీ లేకుండా మత్తు సిరప్‌లను విక్రయించినట్లు కేసు నమోదు చేశారు. అవసరమైన వారికి సిరప్‌లను చేరవేసేందుకు రవాణా సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు



విచారణలో గుర్తించినట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న 50 మత్తు సిరప్ బాటిళ్లను సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు ఆయన తెలిపారు.

## మహేశ్వరంలో ఘనంగా ఉర్సు ఉత్సవాలు

**విశ్వంభర, మహేశ్వరం:** మహే శ్వరం మండల కేంద్రంలోని హజ రత్ సయ్యదినా యతీమ్ షావలి రహమతుల్లా అలై, హజరత్ సయ్య దినా గుమాన్ షా వలి రహమతుల్లా అలై దర్గాల్లో ఉర్సు ఉత్సవాలు ఘ నంగా నిర్వహించారు. మహేశ్వరం జామా మసీదు ఇమామ్ సయ్యద్



అహ్మద్ అలీ ఆధ్వర్యంలో దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గాకు గ్రంథం, గిలాఫ్, చద్దర్, పూలు సమర్పించి ప్రజలంతా ఆయురారోగ్యాలతో, పిల్లాపాపలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో దర్గా సేవకుడు మొహమ్మద్ షఫీ ఉద్దీన్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు షేక్ హాజీ బాబా, గ్రామపంచాయతీ ఐదో వార్డు సభ్యుడు షేక్ ఆజామ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు షేక్ అబుబకర్ బావజీర్, సయ్యద్ ఆదిల్ అలీతో పాటు గ్రామ పెద్దలు, ముస్లిం పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను కలిసిన రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి

**విశ్వంభర,సూర్యాపేట:** నల్లగొండ--ఖమ్మం--వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఖరారైన రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివా సంలో మర్యాదపూర్వకంగా కలి



శారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం, పార్టీ కార్యక్ర మా లు, గ్రాడ్యుయేట్ ఓటర్ల సమ స్వయంపై చర్చించారు. తనను అభ్యర్థిగాఎంపిక చేసిన పార్టీ అధిష్ఠానానికి, పీసీసీ అధ్యక్షుడికి సర్వో త్తమ్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయంతో ఎన్నికల్లో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి కృష్ణారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఝాన్సీ రాజేందర్‌రెడ్డి పరామర్శ

**విశ్వంభర, పాలకుర్తి:** టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి బుధవారం సాయంత్రం దేవరుప్పుల మండలంలోని పలు గ్రా మాల్లో పర్యటించి ఇటీవల మృతిచెం దిన వారి కుటుంబాలను పరామర్శిం చారు. అనారోగ్యంతో చికిత్స పొందు తున్న వారిని కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పలువురు



బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ధర్మాపురంలో దండు సోమయ్య మృతి పట్ల సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముత్యాల లక్ష్మి శస్త్రచికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. దేవరుప్పులలో తోటకూరి వెంకన్న తల్లి గుండె శస్త్రచికిత్స పరిస్థితిని తెలుసుకున్నారు. కారుపోతుల విజయ్ తండ్రి, ఉప్పుల నాగరాజు భార్య మృతికి సంతాపం తెలిపారు. రెడ్డిరాజుల రమేష్‌ను పరామర్శించారు. బొజ్జం సుధీర్ తండ్రి, భాషిపాక శోభన్ తల్లి మృతికి సంతాపం వ్యక్తం చేశారు. కామారెడ్డిగూడెంలో జిలకర కిషన్ భార్య మృతికి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను ఓదార్చారు. చౌదూరులో మాజీ ఎంపీపీ ఇనుముల నర్సయ్య మృతికి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ఝాన్సీ రాజేందర్‌రెడ్డి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుక్కడంఘర్షణలో ఎనిమిది మందిపై హత్యాయత్నం కేసునమోదు .. నిందితులఅరెస్ట్,కోర్టులో రిమాండ్

విశ్వంభర, మాద్గులపల్లి:మాద్గులపల్లి మండలం కుక్కడం గ్రామంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా జరిగిన దాడి ఘటనలో పోలీసులు వేగంగా స్పందించి నిందితులను అరెస్ట్ చేశారు.సెప్టెంబర్ 22 రాత్రిగణేష్ నిమజ్జన సమయం లో కుక్కడం గ్రామానికి చెందిన పొతేపాక సాయి కుమార్ అనే యువకుడిపై అదే గ్రామానికి చెందిన తండు వరుణ్, తండు వేణు, తండు వెంకన్న, తండు లింగయ్య, అనుముల వేణు, అనుముల మహేష్, అనుముల నాగరాజు, మొలకపట్నం హేమంత్ లు కలిసి దాడి చేసి తీవ్రంగా గాయపరిచిహత్యాయత్నానికి పాల్పడ్డారు.ఈ ఘటన పై బాధితుడి ఫిర్యాదు మేర కుపోలీసులు నిందితులపై హత్యాయత్నం తోపాటు ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేశారు.మిర్యాలగూడ ఇంచార్జ్ డీఎస్పీ జి. రవిపర్యవేక్షణలో నిందితు లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు మాద్గుల పల్లి ఎస్సై పంగ సురేష్ యాదవ్ తెలిపారు.

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు బీమా కల్పించాలి



**విశ్వంభర, మహబూబాబాద్:** ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అర్హులైన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ ప్రమాద బీమా ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ పాఠశాలలు, జూని యర్ కళాశాలల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది కోరారు. ఈ మేరకు బుధవారం జిల్లా ఉపాధి అధికారి టి.రజితను కలిసి వినతిపత్రం అందజేశారు. అన్ని ఔట్‌సోర్సింగ్ సంస్థలు ప్రభుత్వం ఒప్పందం చేసుకున్న 16 బ్యాంకుల్లో నమోదు చేసుకుని, ఉద్యోగులకు వేతన ఖాతాలు తెరిపించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆహాన్ సంస్థతో పాటు అన్ని ఔట్‌సోర్సింగ్ సంస్థలు బ్యాంకుల్లో నమోదు కాకపోవడంతో కొందరు ఉద్యోగులకు ఇప్పటికీ వేతన ఖాతాలు అందలేదని తెలిపారు. ఇటీవల రైలు ప్రమాదంలో మృతి చెందిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి షేక్ గౌస్మియాకు కూడా వేతన ఖాతా లేకపోయిందని పేర్కొన్నారు. ఆయన కుటుం బానికి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వర్తించే బీమా ప్రయోజనం అందేలా పరిశీలించాలని కోరారు. అర్హులైన ప్రతి ఉద్యోగికి ప్రమాద బీమా ప్రయోజనం అందేలా సంస్థలకు సూచ నలు ఇచ్చి అవసరమైన చర్యలు తీసుకుంటా మని జిల్లా ఉపాధి అధికారి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఇమాముద్దీన్ మొహమ్మద్, మహమ్మద్ సాజిద్, డి.రమేష్, సి.హెచ్. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.